## ప్రజల మాట ప్రగతి బాట

# కామారెడ్డి నియోజకవర్గం



10, 12, 35వ వార్డుల్లో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి



గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- మ్యానిఫెస్టోను వివరిస్తూ..
- పట్టణంతోపాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కామారెడ్డి/బీబీపేట్/కామారెడ్డి రూరల్/మాచారెడ్డి/ దోమకొండ/రాజంపేట, నవంబర్ 11 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 10, 12, 35వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని శనివారం జోరుగా ప్రచారం నిర్వహించారు. వార్డుల్లోని ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీబీపేట్‌తోపాటు ఉప్పర్‌పల్లి, ఇస్సానగర్, యాడారం, కోనాపూర్, మల్కాపూర్, మాందాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి మండలం శాబ్దిపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ గ్రామంలో సర్పంచ్ హంజీనాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం, ఉపసర్పంచ్ తోకల కిషన్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లోయపల్లి శ్రీధర్‌రావు, భాస్కర్, అబ్దుల్‌ఖాన్, అజీజ్, ఎజాజ్, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు. దోమకొండతోపాటు అంబారీపేట్, ముత్యంపేట్, గొట్టిముక్కుల, అంచనూర్ తదితర గ్రామాల్లో నాయకులు కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రాజంపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని వ్యాపారస్తులు, ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, మహిళలు, రైతులు, యువకులను కలిసి రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ నాయకులు గుర్రాల రవి, గుర్రాల గంగాధర్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



రాజంపేటలో మహిళకు మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దోమకొండలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



ఉప్పర్‌పల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కామారెడ్డి పట్టణంలోని 47వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి

రాజంపేట్ నవంబర్ 11: బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి అన్నారు. మండలంలోని బస్వన్నపల్లిలో గ్రామ సంఘం సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చిన్న సంఘాల పుస్తకాలను బ్యాంకు లోన్ నిమిత్తం పరిశీలించారు. ప్రతి సంఘంలో పొదుపులు రూ.200 జమ చేసుకోవాలని సూచించారు. ఎన్‌పీఏ లేకుండా చూసుకోవాలన్నారు. బస్వన్నపల్లి గ్రామానికి రూ.4 కోట్ల వరకు బ్యాంకు లోన్ తీసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల సమాఖ్య అధ్యక్షురాలు సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి లత, కోశాధికారి లావణ్య, బస్వన్నపల్లి గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, రాధా, సీసీ సాయిలు, వీవోఏలు రాజిరెడ్డి, సుజాత, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు వేగంగా పని చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి జితేశ్ వీ పాటిల్**

కామారెడ్డి, నవంబర్ 11 : ఎఫ్ఎస్టీ, ఎస్టీ, వీఎస్టీ బృందాలతో పాటు సీ-విజిల్ బృందాలు ఇంకా వేగవంతంగా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జితేశ్ వీ పాటిల్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూంను సందర్శించి ఎన్నికల నియమావళి అమలు తదితర అంశాలపై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. నామినేషన్ల ఘట్టం పూర్తయినందునా ఫిర్యాదులు పెరిగే అవకాశముందని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని బృందాలన్నీ చురుగ్గా ఉండడమే కాకుండా వారి పనితీరును సమీక్షించుకొని సమన్వయంతో విధుల్లో నిమగ్నమవ్వాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన అక్రమంగా తరలించే డబ్బు, మద్యం వంటి వాటిని అరికట్టేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్ టీ, వీఎస్టీ బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల అంశాలకు సంబంధించి ఎన్నికల సాధారణ పరిశీలకులు ఛిఫంగ్ అర్థుర్ వర్ఛ్యాయియోకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పరిశీలకులు అన్ని పని దినాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కలెక్టరేట్‌లోని 102 గదిలో అందుబాటులో ఉంటారని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు పరిశీలకులను నేరుగా కలవవచ్చని తెలిపారు. ఏమైనా ఫిర్యాదులు చేయాలంటే 6304108748 ఫోన్ నంబర్ లేదా generalobserverkmrac@gmail.com మెయిల్‌కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

## ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి



అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ ఇంతియాజ్ అలీ

కామారెడ్డి, నవంబర్ 11 : జిల్లా కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ కళాశాలలో శనివారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా భారత తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఇంతియాజ్ అలీ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన వ్యక్తి ఆజాద్ అని కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.